# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శుక్రవారం 10.04.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# రేవంత్ కన్నా కేసీఆరే నయం



## జీవన్ రెడ్డికి కాంగ్రెస్ చాలా చేసింది

### జీవన్ రెడ్డి ఎపిసోడ్‌పై మహేశ్ గౌడ్ రియాక్షన్



**హైదరాబాద్, ఏప్రిల్ 9:** మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీలో చేరాలనే విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ చాలా చేసిందని ప్రస్తావించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారంగాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు.

# త్వరలో కారెక్కుతా

- మాజీ సీఎం కేసీఆర్‌ను కలుస్తా..
- ఆయన నాయకత్వంలో పనిచేసే అవకాశం సంతోషకరం
- కేసీఆర్‌తో నాలుగున్నర దశాబ్దాల స్నేహబంధం నాది
- బీఆర్‌ఎస్ హయాంలో అభివృద్ధి.. రేవంత్ పాలన అట్టర్‌ఫ్లాప్
- గత ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ఇప్పుడేవి?
- రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మార్పును కోరుకుంటున్నరు
- మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నాం
- సుదీర్ఘ రాజకీయ అనుభవం, నిబద్ధత కలిగిన నేత జీవన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌తో కలిసి ప్రయాణించాలని ఆయనను కోరాం
- పార్టీలోకి వస్తే సముచిత స్థానం : వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

10లో..

రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం బాటలో తెలంగాణ నడిచిందని మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించేందుకు జీవన్‌రెడ్డి స్వగృహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం వచ్చిన సందర్భంగా మాట్లాడారు. ఆత్మగౌరవ సమస్య, ప్రజాహిత నిర్లక్ష్యంతోనే కాంగ్రెస్‌ను వీడుతున్నట్టు స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్ల పాలన అట్టర్‌ఫ్లాప్ అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రసాధకుడు కేసీఆర్ నేతృత్వంలో పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉన్నదని తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తో తనకు 45 ఏండ్ల స్నేహం, అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. త్వరలోనే కేసీఆర్‌ను కలుస్తానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని స్పష్టంచేశారు.

### ఉత్కంఠ పోరులో

# లక్నోకు విజయం

### గెలుపు ముంగిట కోల్‌కతా బోల్తా



**కోల్‌కతా :** ఐపీఎల్‌లో ఢిల్లీ, గుజరాత్ మధ్య హోరాహోరీ పోరు మరువకముందే మరో ఉత్కంఠ పోరు అభిమానులను ఊపేసింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ఆఖరి బంతి వరకూ ఉత్కంఠ రేగిన మ్యాచ్‌లో లక్నోనే విజయం వరించింది. కేకేఆర్ నిర్దేశించిన 182 పరుగుల ఛేదనలో ఒకదశలో 128/7తో ఉన్న ఎల్‌ఎస్‌జీని ముకుల్ చౌదరి (27 బంతుల్లో 54 నాటౌట్, 7 ఫోర్లు, 2 సిక్సులు) అసాధారణంగా పోరాడి ఒంటిచేత్తో గెలిపించాడు. అయూశ్ బదోని(34 బంతుల్లో 54,7 ఫోర్లు 2సిక్సులు) కూడా లక్నో విజయంలో కీలకపాత్ర పోషించాడు. మొదట లక్నో ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్‌కు వచ్చిన కేకేఆర్.. నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 181 రన్స్ చేసింది. ఈ సీజన్ ఆరంభం నుంచి నిలకడగా ఆడుతున్న అంగ్‌క్రిష్ రఘువంశీ (33 బంతుల్లో 45, 5 ఫోర్లు, 2 సిక్సులు), కెప్టెన్ అజింక్యా రహానే (24 బంతుల్లో 41, 4 ఫోర్లు, 2 సిక్సులు) ఆరంభంలో మెరుపులు మెరిపించగా ఆఖర్లో పావెల్ (24 బంతుల్లో 39 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సులు), కామెరూన్ గ్రీన్ (24 బంతుల్లో 32 నాటౌట్, 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించి ఆ జట్టు ప్రత్యర్థి ఎదుట పోరాడగలిగే స్కోరును ఉంచగలిగారు. ఛేదనలో లక్నో దూకుడుగానే ఆడినా ఇంపాక్ట్ సబ్ వైభవ్ ఐదో ఓవర్లో ఓపెనర్లు మార్క్రమ్ (22), మిచెల్ మార్ష్ (15)ను ఔట్ చేసి ఆ జట్టును దెబ్బకొట్టాడు. పంత్ (10), పూరన్ (13) సైతం విఫలమైనా ఇంపాక్ట్ ప్లేయర్ బదోని పోరాడాడు. పంత్‌తో కలిసిమూడో వికెట్ 31రన్స్ జత చేసిన అతడు.. పూరన్‌తో 22 పరుగులు జోడించాడు. ఒకపక్క వికెట్లు పడుతున్నా బదోని ఏకాగ్రత చెదరకుండా ఆడి ఆ జట్టును విజయం దిశగా నడిపించాడు. అయితే హాఫ్‌సెంచరీ తర్వాత బదోనిని అనుకుల్ రాయ్ ఔట్ చేయగా నరైన్.. షమీ (1) ని వెనక్కి పంపాడు. ఈ క్రమంలో లక్నో విజయానికి 4 ఓవర్లలో 54 పరుగులు అవసరమవగా ముకుల్ అద్భుతమే చేశాడు. అరోరా బౌలింగ్‌లో 4, 6 బాదిన అతడు.. కార్తీక్ ఓవర్లో రెండు సిక్సులుకొట్టాడు. గ్రీన్ 19వ ఓవర్లోనూ రెండు సిక్సులు, ఫోర్‌తో రెచ్చిపోవడంతో లక్నో గెలుపు సమీకరణం 6 బంతుల్లో 14కు మారింది. అరోరా వేసిన చివరి ఓవర్లో రెండు సిక్సులు కొట్టిన అతడు..లాస్ట్ బాల్‌కు సింగిల్ తీసి లక్నోకు ఉత్కంఠవిజయాన్ని అందించాడు.



### వాయిదాల్లేవ్..

# మొత్తం ఇవ్వాల్సిందే

- రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించాల్సిందే
- సర్కార్ సొమ్ము కాదిది.. వారు దాచుకున్నదే
- ఒక్కరికి బకాయి చెల్లింపు మిగిలిపోయినా.. ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి కోర్టుకు రావాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- కోర్టు ఉత్తర్వులను ఆషామాషీగా తీసుకోవద్దు
- తమతో ఆటలాడొద్దంటూ ధర్మాసనం ఆగ్రహం

**హైదరాబాద్, ఏప్రిల్ 9 :** అన్ని ప్రభుత్వశాఖల్లో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బెనిఫిట్స్ విషయంలో ప్రభుత్వం వాయిదాల పద్ధతిని ఎంచుకోవడానికి వీల్లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. రిటైర్డ్ ఉద్యోగులకు చట్ట ప్రకారం చెల్లించాల్సిన పెన్షన్, జీపీఎఫ్, కమ్యుటేషన్, గ్రాట్యుటీ, ఆర్జిత సెలవు, సరెండర్ లీవ్, గ్రూపు ఇన్సూరెన్స్ తదితర ఉద్యోగ విరమణ ప్రయోజనాలను (మిగతా 10లో..)

# ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాల్సిందే

- కొన్ని వర్గాలనే అనుమతిస్తే హిందూమతానికి నష్టం
- సమాజంలో చీలికలు వస్తాయి
- సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- 1957 నాటి కేసులో తీర్పును ప్రస్తావించిన జస్టిస్ నాగరత్న

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ఆలయాలు, మఠాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాలని, కొన్ని వర్గాలకే అనుమతి ఇచ్చి మరికొన్ని వర్గాలను నిరాకరించ టం వల్ల హిందూ మతంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, సమాజంలో చీలికలు వస్తాయని సుప్రీంకోర్టు పేర్కొంది. శబరిమల తోపాటు దేశంలోని కొన్ని ఆలయాల్లో మహిళలకు ప్రవేశంపై ఉన్న ఆంక్షలకు సంబంధించి దాఖలైన పిటిషన్ల మీద 9 మంది సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణను గురువారం కొనసాగించింది. అయ్యప్ప సేవా సమాజం, నాయర్ సేవా సమాజం, క్షేత్ర సంరక్షణ సమితి తరఫున సీనియ ర్ న్యాయవాది వైద్యనాథన్ వాదనలు వినిపిస్తూ.. కొన్నివర్గాల కోసం ఉన్న ఆలయాలు ఆ వర్గాలకే అనుమతి ఇస్తాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ధర్మాసనంలో ఒకరైన జస్టిస్ నాగరత్న స్పందిస్తూ.. 'ఏ ఆలయంలోనైనా, మఠంలోనైనా ఏదో ఒక వర్గానికే అనుమతి ఉందని, ఇతరులకు లేదని, ఇది ఆ ఆల యం, మఠం సం ప్రదాయంలో భాగమ ని ఎవరైనా చెబితే అది హిందూ మతానికి మంచిది కాదు. అనుమతి ఉన్న ఆ ప్రత్యేక వర్గానికి కూడా ఇది నష్టదాయకంగా పరిణమిస్తుంది' అని తెలిపారు. 1957లో 'వెంకటరమణ దేవరు, మైసూరు రాష్ట్రం' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ నాగరత్న ప్రస్తావించారు. కర్ణాటకలోని వెంకటరమణ దేవరు ఆలయంలోకి గౌడ సారస్వత బ్రాహ్మణులకు తప్ప ఇతరులెవరికీ అనుమతి ఉండేది కాదు. ఈ ఆచారాన్ని సుప్రీంకోర్టు పక్కనపెట్టి హిందువులు అందరికీ ప్రవేశం కల్పిస్తూ నాడు తీర్పు చెప్పింది. దీనిని గుర్తు చేస్తూ, ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాలని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. ఈ అభిప్రాయంతో జస్టిస్ అరవింద్‌కుమార్ ఏకీభవించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు కొనసాగించారు. దేశంలో కొన్ని ఆలయాల్లో మహిళలకు ప్రవేశం లేనట్లుగానే.. మరికొన్ని ఆలయాల్లో పురుషులకు కూడా ప్రవేశం ఉండదని, ఉన్నా కూడా ఆంక్షలతో కూడిన అనుమతి మాత్రమే ఉంటుందని.. ఇవన్నీ విశ్వాసాలు, ఆచారాల్లో భాగమేగానీ.. లింగ వివక్షకు సంబంధించినవి కావన్నారు. అందువల్లే, ఈ అంశం న్యాయసమీక్ష కిందికి రాదని స్పష్టం చేశారు. పురుషులను అనుమతించని, ఆంక్షలతో మాత్రమే అనుమతించే ఆలయాల గురించి చెబుతూ.. కేరళలోని అట్టుకల్ భగవతి, చక్కులతుకవు, కొట్టన్‌కులంగర శ్రీదేవి ఆలయాలు, పుష్కర్‌లోని బ్రహ్మ ఆలయం, కన్యాకుమారిలోని భాగవతి అమ్మన్ ఆలయం, బిహార్ ముజఫర్ పూర్‌లోని మాతా ఆలయం, అసోంలోని కామరూప కామాఖ్య ఆలయాల్లో అమలవుతున్న సంప్రదాయాలను వివరించారు. హిందూమతం మహిళలకు పురుషులతో సమానస్థాయి మాత్రమే కాదు.. అంతకంటే గౌరవనీ యమైన స్థానం ఇచ్చిందని, చారిత్రకపూర్వ కాలం నుంచి కూడా స్త్రీత్వాన్ని పూజించే సంప్రదాయం ఉందని తెలిపారు. స్త్రీ దేవతల్ని పూజించి, వారికి పురుషులు కూడా భక్తులుగా మారే సంప్రదాయం హిందూమతంలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. ఈ కేసులో విచారణను సుప్రీంకోర్టు కొనసాగించనుంది.



# జిల్లాలో పీఎన్ జీ ఏర్పాటుపై కలెక్టర్ సమీక్ష



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు మేరకు జిల్లాలో పీఎన్ జీ కనెక్ష న్ల ఏర్పాటుపై రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయా ల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవా రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఓ సీఎల్ అధికారి రాహుల్ సింగ్, పౌర సరఫరాల శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ గరిమ అగ్ర వాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్ర య్యతో కలిసి సమావేశమయ్యారు. పెద్దపల్లి జిల్లా రామగుం డంలో పీఎన్ జీ ద్వారా సరఫరా అవుతుందని అధికారులు తెలిపారు. తర్వాత కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో పీఎ న్ జీ ద్వారా సరఫరా చేయనున్నామని అధికారులు వివరిం చారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా అధికారి ఎల్ బుచ్చిబాబు, ఈఈ సుదర్శన్ రెడ్డి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ శాంతయ్య, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీ న్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, మిషన్ భగీరథ, విద్యుత్, అటవీ శాఖ అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



వాస్తవం : సిరిసిల్ల

సబ్ స్టేషన్ నిర్మాణానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరి మ అగ్రవాల్ స్థల పరిశీలన చేశారు. జిల్లా సమీకృత కార్యా లయాల సముదాయం సమీపంలో నూతన సబ్ స్టేషన్ ని ర్మాణానికి స్థలాలను గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్ర వాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఎన్పీడీసీఎల్ సీఈ అ శోక్ తో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో సిరిసిల్ల ఆ ర్ డి ఓ వెంకటేశ్వర్లు, సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాపగిరిలో ఉపాధి కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ పంపిణీ



వాస్తవం : కాటారం

ప్రతాపగిరి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనిలో భాగంగా కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ పూర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకరయ్య, ఉపసర్పంచ్ బియ్యని రాజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బందెల స్వామి, ఆశ వర్కర్ కండెల స్వరూప పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 80 మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూలీలకు అందజేశారు. వేసవి కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, తగినంత ద్రవా లు తీసుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో గ్రామ సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# గంగారం గ్రామంలో పశువులకు ఉచిత టీకాలు

## రైతులకు అవగాహన



వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని గంగారం గ్రామంలో గాలికుంటు (ఫుట్ అండ్ మౌత్) వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ని ర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య బృందం రైతులు, ప శుపోషకులకు వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. స ర్పంచ్ సహకారంతో పశువులను సమీకరించి మొత్తం 120 పశువులకు టీకాలు వేశారు. పశువైద్యాధికారి డాక్టర్ జి. రమే ష్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పికార్నో వైరస్ వల్ల వ్యా పించే అంటువ్యాధి అని తెలిపారు. ఈ వ్యాధి వల్ల పశువుల్లో జ్వరం, నోరు, కాళ్లలో బొబ్బలు, పాలు తగ్గడం వంటి లక్షణా లు కనిపిస్తాయని చెప్పారు. ముఖ్యంగా సంకరజాతి పశువు ల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. వ్యాధి నివార ణకు పశువుల పాకలను శుభ్రంగా ఉంచడం, 4 నెలల వయ స్సు దాటిన పశువులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి టీకాలు వేయించడం అవసరమని సూచించారు. సోకిన పశువులను వేరుచేసి, పుండ్లను శుభ్రపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ధీరజ్, పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖ ర్, సుల్తానాబేగం, పశుమిత్ర నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలి

## మెరుగైన వైద్యం అందించాలి

## ఆరోగ్య అవగాహన కల్పించాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారోత్సవాలు

## జిల్లా కేంద్రంలో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ







వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

జిల్లాలోని అన్ని ప్రభుత్వ దవాఖానల్లో రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని రాజన్న సి రిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పా లన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యా చరణలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వ హిస్తున్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో గురువారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రభుత్వ జన రల్ ఆస్పత్రి వద్ద ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్ర వాల్ హాజరయ్యారు. ర్యాలీ అంబేద్కర్ చౌక్ నుంచి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ...ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా అన్ని ప్రభుత్వ దవాఖానల్లో రోగ నిర్ధారణ పరీక్ష లు చేయాలని, రోగులకు ఉత్తమ సేవలు అందించాలని సూ చించారు. ఇంకా మెరుగైన వైద్య సేవల కోసం కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేయాలని ఆదేశించారు. ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఎయిడ్స్ నియంత్రణపై అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వే ములవాడ ఏరియా ఆసుపత్రి, అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధి లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించా రు. నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఎయిడ్స్ బా ధితులకు మెరుగైన వైద్యం, మందులు అందుబాటులో ఉన్నా యని వివరించారు. ట్రాన్స్ జెండర్స్ కోసం ప్రత్యేక వైద్య సే వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత,జీ జీ హెచ్ సూప రింటెండెంట్ ప్రవీణ్ కుమార్,వైద్యులు,సిబ్బంది, పాల్గొన్నారు.

# కాటారం పీహెచ్‌సీలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం



వాస్తవం : కాటారం

కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి/ఎ యిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వైద్యాధికారిణి డా. ఎం. మౌనిక హెచ్ఐవి వ్యాధి వ్యా ప్తి మార్గాలు, నివారణ చర్యలు, పరీక్షల అవసరం గురించి ప్రజలకు వివరించారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, క లుషిత సూదులు, రక్త మార్పిడి మరియు తల్లి నుంచి శిశువు కు హెచ్ఐవి సోకే అవకాశాలపై అవగాహన కల్పించారు. ఏ ఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య మాట్లాడుతూ... చాలా మందికి తమ హెచ్ఐవి స్థితి తెలియదని, సమయానికి పరీక్షలు చేయించుకుంటే ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చు ని అన్నారు. గర్భిణీలు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్ష చేయిం చుకోవాలని సూచించారు. సురక్షిత లైంగిక సంబంధాలు పా టించడం, కండోమ్ వినియోగం, డిస్పోజబుల్ సిరంజిల విని యోగం, ప్రభుత్వ గుర్తింపు పొందిన రక్తాన్ని మాత్రమే ఉప యోగించడం ద్వారా హెచ్ఐవి నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు కాపర్తి రాజు, హెల్త్ అసిస్టెంట్ కే సమ్మయ్య, ల్యాబ్ టెక్నీషియన్ పుష్పలత, మహిళా హెల్త్ అసిస్టెంట్లు ల క్ష్మి, జాడి శ్యామల, స్టాఫ్ నర్స్ కృపావరం, ఫార్మసిస్ట్ రసియా , ఇమ్మానియేల్ సురేష్, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, పద్మ త దితరులు పాల్గొన్నారు.

# ముద్దసాని ఆశయాలను కొనసాగిస్తాం

## రైతులు, పేద ప్రజల కోసం నిరంతరం పరితపించిన నాయకుడు

## ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

వాస్తవం : శంకరపట్నం

రైతుల కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి నిరంతరం కృషి చేశారని, ఆయన ఆశయాలను సదా కొనసాగిస్తామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. వచ్చే ఏడాది జరగనున్న 15వ వర్ధంతి కార్యక్రమం రోజున జమ్మికుంటలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి పదివేల మందితో సభ నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. మాజీ మంత్రి, దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి 14వ పురస్కరించుకొని మానకొండూరు మండలం సదాశివ పల్లి జంక్షన్ లో నెలకొల్పిన ఆయన వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఆయన కాంస్య విగ్రహాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అలుగునూరులోని శ్రీ లక్ష్మీ నరసింహ కన్వెన్షన్ లో నిర్వహించిన ముద్దసాని దామోదర్ రెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు.టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ పేద ప్రజలు, కార్యకర్తల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఎప్పుడో ఏర్పాటు చేయాల్సి ఉండేదని, అనివార్య కారణాలవల్ల కార్యరూపం దాల్చలేదన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నాయకత్వం వహించిన దామోదర్ రెడ్డి ఎంతోమంది నాయకులను తీర్చిదిద్దారని అన్నారు. తనతో పాటు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి లను ఎమ్మెల్యేలను చేసిన ఘనత దామోదర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. దామోదర్ రెడ్డి వల్లనే తాను ఈ స్థాయికి వచ్చానని విజయ రమణారావు సగర్వంగా చెప్పారు. ప్రజలతో, పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎలా ఉండాలో, వారికి దగ్గరగా ఉండి ఎలా పనులు చేయాలో దామోదర్ రెడ్డిని చూసి నేర్చుకున్నానని తెలిపారు. మా సోదరుడు చనిపోతే తమకు దగ్గరుండి పని చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా




అధ్యక్షుడిగా ప్రతిపక్ష హోదాలో ఉన్నటువంటి ఏకైక ఎమ్మెల్యే ముద్దసాని దామోదర్ రెడ్డి అని, 1994లో జరిగిన ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. నిరంతరం ఆయన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, రైతుల కోసం కృషి చేశారని అన్నారు. కమలాపూర్ నియోజకవర్గంలో ఒక్క మడి కూడా ఎండకుండా కాలువ ద్వారా నిరంతరం నీళ్లు పారించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆనాడు గ్రామాల్లో నక్సలైట్ల ఉద్యమం కొనసాగుతున్న సందర్భంలో చాలామంది యువకులు గ్రామాల్లో ఉండలేని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. పార్టీ కార్యకర్తలు ఎన్కౌంటర్ల పాలు కాకుండా, పోలీసు దెబ్బలు తినకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేశారు. తనను నమ్ముకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు న్యాయం చేశారని అన్నారు. ఆయన ఒక్క పిలుపు ఇస్తే పదివేల మంది కార్యకర్తలు ఒక చోటికి చేరేవారన్నారు. కమలాపూర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి కంచుకోటలా తయారు చేశారని,ఇప్పటికీ ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవలేదని అన్నారు. రెండు దశాబ్దాల పాటు వరుస విజయాలతో దూసుకుపోయిన దామోదర్ రెడ్డి,2004 ఎన్నికల్లో అనారోగ్య కారణాల వల్లనే ఆయన ఓటమి చెందారని తెలిపారు. దామోదర్ రెడ్డి భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన గురించి తలవని ఊరు, మనిషి లేదని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని విజయ రమణారావు పిలుపునిచ్చారు. పేద ప్రజల పక్షపాతి దామోదర్ రెడ్డి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రెండు దశాబ్దాల పాటు సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా మంత్రిగా పని చేసిన ముద్దసాని దామోదర్ రెడ్డి పేద ప్రజల పక్షపాతి అని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ అన్నారు. ముద్దసానిది మా పక్క ఊరే కావడంతో ఆయన వద్దకు ఏ పనికి వెళ్లినా కూడా కాదనకుండా చేశారని గుర్తు చేశారు. ఆయన ఫోను తీశాడు అంటే ఆ పని కచ్చితంగా కావాల్సిందేనని అన్నారు. ఆయనను నమ్ముకున్న పార్టీ కార్యకర్తలు, ప్రజలకు ఎంతో సేవ చేశాడని గుర్తు చేశారు. దేవాలయాల్లోకి దళితులను రానివ్వ లేని రోజుల్లో ఇల్లందకుంట దేవస్థానానికి దళితుడిని చైర్మన్ చేసిన ఘనత దామోదర్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. తన కుటుంబ సభ్యులు వ్యతిరేకించినా కూడా ఒక దళితురాలిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారని అన్నారు. దామోదర్ రెడ్డి విగ్రహాన్ని దామోదర్ రెడ్డి నాయకత్వం ఎంతోమందికి రోల్ మోడల్ గా నిలిచిందని, ఆయన నాయకత్వంలో పలువురు ఎమ్మెల్యేలుగా, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యారని అన్నారు. దామన్న అడుగుజాడల్లో నడుస్తున్న ప్రభుత్వ విప్ విజయ రమణారావు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడతామని సత్యనారాయణ స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లాను శాసించిన ఏకైక నాయకుడు దామోదర్ రెడ్డి అని,ఆ నాయకుని వర్ధంతిని మనం జరుపుకోవడం సంతోషకరమన్నారు. ముద్దసానికి కృతజ్ఞతగా సదాశివపల్లిలో విగ్రహాన్ని నెలకొల్పామని కవ్వం పల్లి వివరించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మేయర్ కె శ్రీనివాస్, సత్తు మల్లేశం, పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పాతుపల్లి ఎల్లయ్య, హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వోడితెల ప్రణవ్ బాబు, దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ముద్దసాని పురుషోత్తం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు కొత్తూరి జగన్ గౌడ్, వాసాల రమేష్, డాక్టర్ పి. రవీందర్ రావు, కర్రు నాగయ్య, మాదాడి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్,ఆకుల నరసయ్య, మినుపాల ప్రకాష్ రావు, అక్కపాక తిరుపతి, కొత్త తిరుపతిరెడ్డి, కందుల ఆది రెడ్డి, చందా గాంధీ, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఊకంటి మధుకర్, పొనగంటి మల్లయ్య, శ్రీకాంత్ రెడ్డి, రామస్వామి, రఘు, కార్పొరేటర్ నందిని, గోపు మల్లారెడ్డి, రవి యాదవ్, కంది అశోక రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, చింతల లక్ష్మారెడ్డి, నోముల అనిల్, రవీంద్రచారి, తాళ్లపల్లి సంపత్ గౌడ్ జావా శ్రీనివాసరెడ్డి, ముసుకు ఉపేందర్ రెడ్డి, గోపగోని బసవయ్య గౌడ్, పాల్గొన్నారు.

# శంకరపట్నంలో కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే కవ్వంపల్లి

వాస్తవం : శంకరపట్నం

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారాలు కొనసాగిస్తున్నాయని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని అయితే ఈ పథకాలపై ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు బెంబేలెత్తిపోయి దుష్ప్రచారాలకు ఒడిగట్టాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం దారులకు ఉచిత విద్యుత్తు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, సన్నవడ్లకు 500 బోనస్, రైతు భరోసా పథకాల ప్రభుత్వం అమలు చేస్తుండడంతో ప్రతిపక్షాలకు మింగుడు పడక దుష్ప్రచారం కొనసాగిస్తున్నాయని, వీటిని ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు తిప్పి పట్టాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికీ ఆదాయ మార్గాలను అన్వేషించుకుంటూ సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతామని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఇప్పటివరకు 24 విడతల్లో చెక్కులు పంపిణీ



చేశామని, 24వ విడతలో 102 మంది లబ్ధిదారులకు 28 లక్షల 21 వేలు మంజూరు, కాగా వాటిని చెక్కుల రూపంలో పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్యే వివరించారు. అలాగే 91 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఎంపీ ఓ ప్రభాకర్, మాజీ జడ్పిటిసి, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు మత్స్య గిరేంద్ర స్వామి ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి,పార్టీ నాయకులు ఊకంటి మధుకర్, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కవ్వ పద్మ, చింతిరెడ్డి పద్మ, దుర్గం తిరుపతి, తాటికొండ సదానందం, రెడ్డి పవన్ కుమార్, గొట్టే మధు, ఆడితం కుమార్, గండికోట రవి, నూనె శ్రీకాంత్, జంపయ్య, ఇషాముద్దీన్, గాజుల మహేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో అక్రమ ఇంటి నిర్మాణంపై చర్యలు



వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామస్తుల ద్వారా సమాచారం అందడంతో అధికారులు వెంటనే స్పందించారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని నిర్మాణ పనులను నిలిపివేశారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను ట్రాక్టర్ సహాయంతో అక్కడి నుంచి తరలించారు.గ్రామంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా తప్పనిసరిగా గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామ అభివృద్ధి,నియమ నిబంధనల అమలు కోసం ఇలాంటిచర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# జాతీయ స్థాయిలో వేములవాడ టీచర్‌కు గుర్తింపు



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణం లోని స్థానిక (పీఎం శ్రీ. జెడ్. పి. ఎచ్. ఎస్ ) బాలికల. ఉన్నత పాఠశాల లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు కె రాధిక కు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. భారతీ ఎయిర్‌టెల్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ఉపాధ్యాయుల ( టి. ఎల్. ఎం ) బోధనా సామగ్రి.తయారీ పోటీల్లో ఆమె రూపొందించిన. (పరమాణు నిర్మాణం) నమూనాకు ద్వితీయ బహుమతి లభించింది.క్లిష్టమైన సైన్స్ అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించడంలో ఆమె చూపిన సృజనాత్మకతకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి బన్నాజి నేతృత్వంలో రాధిక టీచర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.రాధిక కృషిని చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో ఇటువంటి గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు.ఈ ఘనవిజయం సాధించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుల మాట్లాడుతూ.... రాధిక సాధించిన ఈ విజయం మన పాఠశాలకే కాకుండా జిల్లాకే గర్వకారణం. ఉపాధ్యాయులు తమ సృజనాత్మకతతో బోధనను సులభతరం చేస్తే విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఈ విజయం విద్యార్థులకు, తోటి ఉపాధ్యాయులకు గొప్ప స్ఫూర్తినిస్తుందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి కృష్ణ, వి బాలరాజు, పి సత్యనారాయణ, ఎ సరళ, టి సరిత, టి బాబు రాజు, జె రవీందర్ రావు, ఎస్ స్వాతి, సిహెచ్ అరుంధతి. కె సుచరిత, పి వనిత, పి సవిత, జి వనిత, ఎ సునీత, సిబ్బంది తదితరులు పాల్గొని రాధిక కు అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా వంగ గిరిధర్ రెడ్డి నియామకం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆదేశాల మేరకు ఎ ల్లారెడ్డి పేట మండల కేంద్ర దానికి చెందిన వంగ గిరిధర్ రెడ్డిని. రాజన్న సిరి సిల్ల జిల్లా. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉ త్తర్వులు జారీ చేశారు.యు వతకు ప్రాధాన్యత ఇస్తూ తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు వంగ గిరిధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మ కంఉంచిన మహేష్ గౌడ్, సంగీతం శ్రీనివాస్. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# నేడే ఉచిత మెగా వైద్య శిబిరం




వాస్తవం : వేములవాడ

ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో మాతృశ్రీ మల్టీస్పెషల్టి హాస్పిటల్, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో ఏప్రిల్ 10 శుక్రవారం నిర్వహించనున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ చెన్నమనేని వికాస్ పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు సేవలు అందించనున్నారు. బీపీ, షుగర్, గుండె,కంటి, ఎముకలు, మహిళల ఆరోగ్య సమస్యలకు ఉచిత పరీక్షలు నిర్వహించనున్నట్లు అలాగే 2–డి ఈకో, ఎక్స్–రే, మామోగ్రఫీ, ఈసీజీ వంటి నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.పట్టణ ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 91000 33082, 96405 15 720 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ప్రతి పాఠశాలలో ఒక్కరైనా బోధనేతర సిబ్బందిని నియమించాలి

### ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్



వాస్తవం : వేములవాడ

రాష్ట్రోపాధ్యాయ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రేవోజు సదానందం అధ్యక్షతన వేములవాడ పట్టణం లోని గవర్నమెంట్ హైస్కూల్ లో గురువారం నిర్వహించారు.ఈ సమావేశంలో సంఘ కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వం పి.ఆర్. సీ. నివేదిక ను తెప్పించుకుని వెంటనే పి.ఆర్. సీ.ని ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డి. ఏ లను వెంటనే విడుదల చేయాలని, పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, ప్రాథమిక పాఠశాలలన్నింటిలో ప్రిప్రైమరీ తరగతులు ప్రారంభించాలని, పదవ తరగతి లో ఫిజిక్స్, బయోలజీ లలో 100 మార్కులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించాలని , పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని మరియు ప్రతి పాఠశాలలో ఒక్కరైనా బోధనేతర సిబ్బందిని నియమించాలి. వివిధ తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్ వార్షిక నివేదిక సమర్పించడం జరిగింది.అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు హాజరై వార్షిక నివేదికలు సమర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో యాదగిరి, రామంచ రవీందర్, ఎం. ఎస్.టీ.యూ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్,ఎస్ టీ యూ జిల్లా ఆర్థిక కార్యదర్శి నవీన్, మరియు జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.

# రామారావుపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

### అవగాహనతో పాటు వాహనాల తనిఖీలు



వాస్తవం : జైపూర్

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జైపూర్ సి ఐ నవీన్ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో రామారావుపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జైపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, వారితో మాట్లాడి ప్రజలకు భద్రతా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆస్తి సంబంధిత నేరాలు, రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ మోసాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా అపరిచితులపై అప్రమత్తంగా ఉండడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం, ఆన్‌లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించగా, సరైన పత్రాలు లేని 66 రెండు చక్రాల వాహనాలు మరియు 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా చట్టబద్ధమైన పత్రాలు కలిగి ఉండాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల భద్రత కోసం ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, పోలీసులతో సహకరించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు

### సర్పంచ్ చిందం మహేష్

వాస్తవం : రామగిరి

గురువారం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పన్నూర్ – క్రాస్ రోడ్ వద్ద చలివేంద్రం ను స్థానిక సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యం లో మండల పంచాయతీ అధికారి సమ్మిరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజల,ప్రయాణికుల దాహార్తి తీర్చడం కోసం గ్రామపంచాయతీ సహకారంతో పన్నూర్ క్రాస్ రోడ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూక్యా ప్రేమలత,వార్డు సభ్యులు చేతి సుధాకర్,సల్వాల సదానందం,తన్నీరు ప్రదీప్,తాండ్ర ప్రశాంత్,భాస్కరి అరుణ,నాగుల రమాదేవి,గౌడ వైష్ణవి,యం.డి.నూర్జహాన్,గౌడ సత్తయ్య,నాగుల కృష్ణ,పెరుమాండ్ల అభి,మొత్కూరి సాయి,ఇజ్జగిరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.



వాస్తవం



# కూరగాయలు సాగు పెంచేందుకు ప్రత్యేక చర్యలు

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రైతులకు విత్తనాల ప్యాకెట్లు పంపిణీ

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

కూరగాయలు సాగు పెంచేందుకు రాష్ట్ర ఉద్యానవన శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్ర ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూరగాయల సాగు కు ప్రోత్సాహం అందించేందుకు, కూరగాయల కొరత రాకుండా ఉండేందుకు రైతులకు ఉచితంగా విత్తనాల ప్యాకెట్లు పంపించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....రాష్ట్ర ఉద్యానవన శాఖ నుంచి జిల్లాకు మొత్తం 1250 విత్తనాల ప్యాకెట్లు వచ్చాయని తెలిపారు. విత్తనాల ప్యాకెట్లు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపు నిచ్చారు. ఈ ప్యాకెట్ లో టమాట,



బెండ, మిరప, తోట కూర, పాలకూర విత్తనాలు ఉంటాయని వెల్లడించారు. ఒక్కో ప్యాకెట్ 20 గుంటల భూమి విస్తీర్ణంనకు సరిపోతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి గోవర్ధన్, పీఏసీఎస్ కూరగాయల వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లెల్ల ప్రవేట్ పాఠశాలలో దారుణం

## విద్యార్థినిని విచక్షణారహితంగా కొట్టిన ఉపాధ్యాయురాలు

వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామంలోని క్రాసింగ్ లో ఉన్న విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న సోఫియా అనే విద్యార్థిని ఇష్టం వచ్చినట్లు చితకబాదిన ఉపాధ్యాయురాలు. విద్యార్థి శరీరంపై దద్దులు వచ్చేలా కట్టెతో విచక్షణారహితంగా కొట్టిన ఉపాధ్యాయురాలు. హోంవర్క్ నీటుగా చేయలేదు అనే కారణంతో విద్యార్థి సోఫియా పై దాడి. పాఠశాలల్లో ఉపాధ్యాయుల చేతిలో విద్యార్థులు ముఖ్యంగా బాలికలు శారీరక దాడులకు అక్కడక్కడ గురవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్న ఉపాధ్యాయులు తీరు మార్చుకోకపోగా మళ్ళీ,మళ్లీ దాడి ఘటనలు పునరావృతం అవ్వడం చాలా బాధాకరం. కాగా ఈ పాఠశాల నిర్వాహకులు ఫీజుల విషయంలో కూడా విద్యార్థులను ఇబ్బంది



పెడుతూ బయట ఎండలో నిలబెడుతున్నారనే ఆరోపణలు తల్లిదండ్రుల నుండి వెలువెత్తుతున్నాయి. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు విచారణ చేసిపాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయురాలి పై చర్యలు తీసుకోవాలని స్థానికులు,విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు..

# బృందావన్ కాల్వను శుద్ధిచేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

## ఇండ్ల మధ్యనే మురికికంపు, దుర్వసనతో ప్రజలు అనారోగ్యం పాలౌతున్నా పట్టించుకొని పాలకులు

వాస్తవం : మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఇండ్ల మధ్యనే బృందావన్ కాల్వ చెత్త చేదారంతో కంపు, దుర్వసనతో ప్రజలు అనారోగ్యం పాలౌవు తున్నా పాలకులు పట్టించుకోవడం లేదని, వెంటనే చెత్తను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. పార్టీ పిలుపు మేరకు గురువారం రోజున సమస్యలపై పోరుయాత్ర లో భాగంగా బృందావన్ కాల్వను పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.....మోత్కూ ర్ మున్సిపల్ కేంద్రంలో ఇండ్ల మధ్యన దాదాపు అరకిలోమీ టర్ పొడువునా కాల్వలో చెత్త చేదారం చేరి, కంపు దుర్వా సనతో చుట్టుప్రక్కల ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఈ మురికినీరు పక్కనే ఉన్న చెరువులోకి వెళ్లి ఆ నీరుకూడ కలుషితం అవుతున్నాయని అన్నారు. అ ధికారులు తక్షణమే



స్పందించి బృందావన్ కాల్వలో చెత్త ను తొలగించి శుభ్రం చేయడంతో పాటు, కాల్వ చుట్టూ గోడ నిర్మించి ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా చూడాలని కో రారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, టౌన్ కార్యదర్శి రాచకొండ రాములమ్మ , రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, గుండు ల క్ష్మి, మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహా,బొమ్మగాని చంద్రయ్య, ఎండీ ఇబ్రహీం, అన్నెందాసు సావిత్ర, ఎండీ షాహీర , తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు బిజెపి, టిఆర్ఎస్ నాయకుల సంఘీభావం



వాస్తవం : అందోల్

తమ న్యాయమైన కోరికల కోసం సమ్మె చేస్తున్న విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నిరవదిక సమ్మెకు బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు. అందోల్ జోగిపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బిజెపి జిల్లా నాయకులు పు లుగు గోపాలరావు విద్యుత్ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సమ్మెలో పాల్గొని మాట్లాడారు. తమ న్యాయమైన కోరికల కోసం పోరాటం చేస్తున్న ఉద్యోగుల సమస్యలు సత్వరం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు ఆయన వెంట బిజెపి కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు కడ ల రాములు, బిజెపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం టిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి మాజీ మార్కెట్ చైర్మన్ పలంచల నారాయణ ఉద్యోగుల సమ్మెకుమద్దతు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కా ఉంచాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం పల్లెవెంకటరమణ దాసరి వెంకటేష్ ,రఫిక్, పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పోచమ్మ బోనాల పండుగ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని ముదిరాజు కులస్తుల ఆధ్వర్యంలో గురువారం శ్రీ పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. కులదైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి పండుగ శుక్రవారం నిర్వహిస్తుండగా దానికి ముందు శ్రీ పోచమ్మ తల్లికి పసుపు కుంకుమ, వేప దండలు, కల్లు సాకం, గొర్రెలు, కోడిపుంజులతో ఇంటికో బోనంతో తప్పుల వాయిద్యాలు, దాయతమ్ముల మంత్రోత్సచ్చరణలు, దండకలతో ఊరేగింపుగా వచ్చి శ్రీ పోచమ్మ తల్లి గుడిలో తల్లికి నైవేద్యం సమర్పించారు. దాయతమ్ముల నృత్యాలు ప్రత్యేకంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ముదిరాజు గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు, కులస్తులు, భక్తులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి పెద్ద పీట

**జూన్ నుండి ఇందిరమ్మ ఆత్మీయ బరోసా అమలు**

**చందుర్తి మండలం కేంద్రంలో సర్వే నంబర్ 176 సర్వే చేసి నివేదికలు ఇవ్వాలి**

**జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలి**

**రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వాస్తవం : చందుర్తి

ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. గురువారం చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 18 లక్షల 47 వేల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు.. అనంతరం 99 మంది లబ్ధిదారులకు 32 లక్షల 45 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ఒక వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి రెండు సమాంతరంగా జరుగుతున్నాయని అన్నారు.. ప్రజా పథం ఇందిరమ్మ గ్రామ సభ మల్యాల గ్రామంలో నిర్వహించి ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా 1737 కోట్లు నిధులు మంజూరు చేశారని అన్నారు.వారి హయంలో రుద్రంగి నాగారం చెరువు, మర్రిపల్లి ప్రాజెక్ట్,చందుర్తి ప్రాజెక్ట్ ఆనాడే పూర్తి చేశాం అన్నారు.కానీ గత పది సంవత్సరాలలో వేములవాడ ప్రాంతంలో ఒక్క ప్రాజెక్ట్ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు.ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో ఉన్నప్పోరు వద్ద ఒకే మండలంలో చందుర్తి రుద్రంగి గ్రామాల్లో రెండు జూనియర్ కళాశాలలను మంజూరు చేసినట్లు తెలిపారు.విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులు కళాశాలకు రామన్నపేట, సనుగుల



నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కళాశాల వరకు పొడిగించాలని విప్ ను అధ్యాపకులు కోరగా వెంటనే ఆర్టీసీ డిపో మేనేజర్ తో విప్ మాట్లాడి రామన్నపేట వరకు వచ్చే బస్సు చందుర్తి వరకు సనుగుల వేములవాడ బస్సు విద్యార్థులకు ఉపయోగపడేలా చందుర్తి ప్రభుత్వ కళాశాల వరకు పొడిగించాలని సూచించారు.గత ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి ఒక్క విద్యార్థికి ఒకే మెనూ ఉండేలా డైట్ ప్లాన్ అమలు చేశారని అలాగే డైట్ మరియు కాస్మొటిక్ ఛార్జీలను పెంచారని తెలిపారు.రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా తో పాటు విద్యార్థులకు పోషక పదార్థాలతో కూడిన ఆహారం అందేయాలనీ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పించింది అని తెలిపారు.ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించారని నేడు ప్రజా ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం జరిగింది అన్నారు..క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటుచేసి పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్వోసిలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు.. రాష్ట్రంలో ఉచిత బస్సు ద్వారా సుమారు 10 వేల కోట్ల రూపాయల ప్రయాణాలు అయ్యాయని అన్నారు.. నూతన రేషన్ కార్డులు మంజూరు చేశాం అన్నారు.చందుర్తి మోత్కరావుపేట రోడ్డు రోడ్డు నిర్మాణం కోసం టెండర్లు పూర్తయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.హామ్ పథకం ద్వారా వేములవాడ నుండి సిరికొండ మధ్య 100 ఫీట్ల వరకు రోడ్డు నిర్మాణానికి 160 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. ఇది రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కేటీఆర్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మేం తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు..నియోజకవర్గ పరిధిలోని హనుమాజీపేట నుండి అజ్మీరా తండా వరకు 25 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.దేశంలో రోల్ మోడల్ గా ఆత్మీయ బరోసా పథకం.దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో 5 లక్షల జీవిత బీమా కల్పించనున్నామని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు ఇస్తున్నామని వివరించారు. రూ.14, 600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు.చందుర్తి మండలం కేంద్రంలో సర్వే నంబర్ 176 సర్వే చేసి నివేదికలు ఇవ్వాలి భవిష్యత్తు అవసరాల కోసం మండల కేంద్రంలో 176 సర్వే నంబర్ లో మూడు రోజుల్లో సర్వే చేసి నివేదికలు ఇవ్వాలని విప్ సూచించారు.అధికారులు శ్రద్ధతో పని చేయాలని తెలిపారు..పేద ప్రజలకు ఇచ్చిన ప్రభుత్వ భూములను ముట్టుకోవద్దుని అన్నారు.. చందుర్తి మండలాన్ని అన్ని రంగాల అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# తెలంగాణ జాగృతిలో భారీగా చేరికలు



వాస్తవం : జైపూర్

సింగరేణి జాగృతి రాష్ట్ర నాయకులు, మంచిర్యాల జిల్లా తెలంగాణ జాగృతి నాయకుడు కొరకొప్పుల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలో తెలంగాణ జాగృతి బలోపేతానికి మరో ముందడుగు పడింది. మంచిర్యాల జిల్లా కి చెందిన ప్రేమ్ రావు, దిలీప్ గౌడ్, రాజు గౌడ్, నారాయణ, వసంత, తిరుపతి, వెంకటేష్, రమేష్ తో పాటు జైపూర్ మండలం లోని తదితరులు 57 మంది నాయకులు, కార్యకర్తలు తెలంగాణ జాగృతిలో చేరారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత పాల్గొని, నూతన సభ్యులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత, సామాజిక న్యాయం సాధనలో తెలంగాణ జాగృతి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి సంస్థ ను మరింత బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయా లని పిలుపునిచ్చారు.కొరకొప్పుల మహేష్ గౌడ్ మాట్లాడుతూ,తెలంగాణ జాగృతి సిద్ధాంతాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో సంస్థను మరింత విస్తరించేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు.

# గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వైద్య ఆరోగ్యశాఖ సేవలపై సమీక్ష**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి



గర్భిణులపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మాతా, శిశు మరణాలు, తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువుల మరణాలు జిల్లాలో జరగకూడదని స్పష్టం చేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్లు, ఆశా కార్యకర్తలు నిత్యం గర్భిణులతో మాట్లాడాలని వారి కుటుంబ ఆరోగ్య చరిత్ర ఇతర వివరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లోనే ఎక్కువ ప్రసవాలు అయ్యేలా వైద్యులు శ్రద్ధ పెట్టాలని, గర్భిణులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత, డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్రబాబు, వైద్యులు,సిబ్బంది, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వాస్తవం : మాడుగులపల్లి

మండల పరిధిలోని గండ్రవాణిగూడెం మరియు సీత్యాతండ గ్రామంలో వేములపల్లి పిఏసిఎస్ ద్వారా ఏర్పాటి చేసినటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం స్థానిక సర్పంచులు బొబ్బిలి కావ్య శ్రీనివాస్, రాయరపు ఉమారాణి వెంకన్న రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ రజిత, ఉపసర్పంచులు కొనతం కళావతి సత్యనారాయణ, రమావత్ సైదా, సీఈఓ రవీంద్రరావు, మాజీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి, కర్ర శ్రీనివాసరెడ్డి, వార్డ్ మెంబర్లు వాంకుడోతు సంతోష్ కుమార్, బాణావత్ మస్తాన్, మాడుగుల సుక్కయ్య, వాంకుడు శ్రీను,రామవత్ లక్ష్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.





# జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్లుగా ఎంపికైన కెమిస్టులకు ఘన సన్మానం

వాస్తవం : జైపూర్

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి)లో ప్రతి భకు మరొక గుర్తింపుగా నిలిచే కార్యక్రమం నిర్వహించారు. పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఇటీవల సింగరేణి సంస్థ నిర్వహించిన అంత ర్గత పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్లుగా ఎంపికైన ముగ్గురు కెమిస్టులు అజ్మీర మోహన్, సంఘం శివశంకర్, గాదె శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్టిపిపి జనరల్ మేనేజర్ ఎం. నరసింహారావు మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో ఎదగాలంటే కృషి, క్రమశిక్షణ, పట్టుదల, అంకిత భావం అనేవి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ లక్షణాల ను అలవర్చుకున్న వారే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని తెలిపారు. ఎంపికైన కెమిస్టులు తమ ప్రతిభతో సంస్థకు గౌర వం తీసుకువచ్చారని, ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలవా లని ఆకాంక్షించారు. అంతర్గత పరీక్షల్లో పోటీ తీవ్రంగా ఉన్న ప్పటికీ, ఎస్టిపిపికి చెందిన ఈ ముగ్గురు కెమిస్టులు విశేష ప్ర తిభ కనబరిచి జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్లుగా ఎంపిక కావ డం గర్వకారణమని అధికారులు అభిప్రాయపడ్డారు. వారి కృషి, నైపుణ్యం, నిబద్ధత సంస్థ అభివృద్ధికి దోహదపడతాయ



ని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎంపికైన వారిని శాలు వాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, ఆఫీస్ ఆర్డర్లను అధికారికంగా అందించారు. సహచర ఉద్యోగులు, యూని యన్ ప్రతినిధులు వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎం. మదన్ మోహన్, ఏఐ టీయూసీ పిట్ సెక్రటరీ సిహెచ్. సత్యనారాయణ, సీఎంఓఏఐ అధ్యక్షుడు డి. పంతులా, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు , డీజీఎం (ఆపరేషన్స్) సంతోష్ కుమార్, ఎస్ఈ (అనలైటిక ల్) సుబ్బారావు తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొని స న్మానితులను అభినందించారు.

# తాగునీటి సమస్యను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు



వాస్తవం : దౌల్తాబాద్

గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను త్వరితగతిన పరి ష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన దౌల్తాబాద్ మండ లంలోని కోనాపూర్, దీపాయంపల్లి, లింగరాజుపల్లి, గువ్వలేగి గ్రామాల్లో పర్యటించి తాగునీటి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని వాటర్ ట్యాంకులు, పైప్ లైన్లు, నీటి సరఫరా పరిస్థితులను పరిశీలించి సంబంధిత అ ధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఎక్కడైనా లో పాలు ఉన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామా ల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీ సుకుంటున్నామని, ఎక్కడ సమస్యలు ఉన్నా వాటిని గుర్తించి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ విక్రమ్ గౌడ్, ఏఈలు అభినయ్, విశ్లేష్, సర్పంచులు రుక్మిణి రాజిరెడ్డి, దుర్గేష్, ప్రకాష్, శేఖర్ రెడ్డి త దితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సిపిఐ...

## ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యం
## పుస్తకాల నర్సింగ్ రావు

వాస్తవం : రాజేంద్రనగర్

ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు అన్నారు. గురు వారం రాజేంద్రనగర్ మైలార్దేవ్‌పల్లి, లక్ష్మీగూడా, ఉడంగడ్డ ప్రాంతాలలో సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమం జరిగింది. రాజేంద్రనగర్ మండల కార్య దర్శి కన్యకారి నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా పుస్తకాల నర్సింగ్ రావు, పాను గంటి పర్వతాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ... దేశంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతు ల కష్టాలు, విద్య, ఆరోగ్య రంగాలలో సంక్షోభం ప్రజల జీవి తాలను కుదిపేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ ప్రజ ల పక్షాన నిలబడి పోరాడుతుందని అన్నారు. కార్మికుల సమ స్యలు తీరక నేటికీ కనీస వేతనాలు అమలు కాకపోవడం సి గ్గుచేటన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థ పెరుగుదల కార్మిక హక్కుల ఉల్లంఘన జరుగుతుందని ఆరోపించారు. కృత్రిమ కొరత ఏర్పడి గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. నిత్య వసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతు న్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని వాపోయా




రు. మైలార్ దేవపల్లి గ్రామ పెద్దలు సిపిఐ పార్టీ కి ఆర్థిక సా యం చేశారన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏ ప్రిల్ 1 నుండి 10 వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమం చే పట్టామన్నారు. పోరాటాల పార్టీకి చేయూతనివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మైలార్దేవ్‌పల్లి, లక్ష్మీగూడా, ఉడంగడ్డ ప్రాం తంలో ఈరోజు 8310 రూపాయల విరాళాలను సేకరించ డం జరిగిందని తెలిపారు. 270 కుటుంబాలను, వ్యాపారస్తు లను కలిసామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జి ల్లా కౌన్సిల్ సభ్యులు జే. ఆనంద్ గౌడ్ మండల సహాయ కా ర్యదర్శి జె. విజయ్ ఆనంద్ గౌడ్, మండల కార్యాలయం కా ర్యదర్శి జి. సత్యం, భారత జాతీయ మహిళా సమాఖ్య మం డల అధ్యక్షులు మునీశ్వరి, మండల ఉపాధ్యక్షులు కుకునూరు వాణి, సయ్యద్ ఖాజా, ఎండి సలీం, సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు జే. సదానంద గౌడ్, సాబీర్, మౌనిక, జ్యోతి, ఊర్మి ళ, బుజ్జి, కృష్ణ, లక్ష్మయ్య, కైలాసమ్మ, జిలాని, పుష్ప, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్ ఎండ్ సోక్ ఫిట్ లోకి మురికి నీరు విడుదల



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ పరిధి రాంనగర్ లోని డ్రైన్ ఎండ్ సోక్ ఫిట్ లోకి గురువారం మురికి నీరు విడుదల చేశారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ఆధ్వర్యంలో సోక్ ఫి ట్ నిర్మాణం జరిగింది. మురికి నీరు తో ఇబ్బంది అవుతుంద ని స్థానికుల ఫిర్యాద్ మేరకు సోక్ ఫిట్ నిర్మాణం చేశారు. ము రికి కాలువలో భారీగా ఆగిన మురికి నీరు సోక్ ఫిట్ లోకి చేరడంతో తాత్కాలికంగా ఇబ్బందులు తగ్గుతాయని సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణి తేజ, సె క్రటరీ గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు

## సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి
## యానాల దామోదర్ రెడ్డి

వాస్తవం : మోత్కూర్

పేదల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసిన పోరాట యోధుడు కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు అని సిపిఐ యా దాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు సిపిఐ భారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చండ రాజేశ్వరరావు 33 వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం నాడుమోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సిపి ఐ కార్యాలయం(కే ఆర్ ) భవన్లో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో చండ్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమా లవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వర్ధంతి



సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ము ఖ్య పాల్గొని మాట్లాడుతూ...పేద ప్రజల పక్షాన నిలబడి సమాజంలో సమానత్వం న్యాయం స్థాపించాలని గొప్ప లక్ష్యంతో అనేక పోరాటాలు చేసిన పోరాట యోధుడు కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు కొనియాడారు 1914లో కృష్ణాజిల్లాలో జూన్ 6న జన్మించి చిన్ననాటి నుండి పేద ప్రజల పక్షాన పేదల జరుగుతున్న అన్యాయాలపై అనేక పోరాటాలు నిర్వహించి సమానత్వం కావాలని ఎర్రజెండా నాయకత్వన అనేక పోరాటాలు చేశారన్నారు వారి ఆశ య సాధన కోసం నిరంతరం శ్రమించాలని ఆయన కోరా రు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ గీతా పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు చాప ల అంజయ్య ప్రజానాట్యమండలి మోత్కూర్ మండలం అధ్యక్షులు గొలుసుల యాదగిరి బీసీ సంఘం మండల కార్యదర్శి పెండ వెంకటేశ్వర్లు తాడూరు లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి

**6000 రూపాయలు పెన్షన్ వెంటనే అమలు చేయాలి**
**వికలాంగులకు ఎన్నికలో నామినేట్ పోస్టులు అమలు చేయాలి**
**ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్**



వాస్తవం : మోత్కూర్

మోత్కూర్ మండలం హెడ్ కోటర్ లో ఎన్ పి ఆర్ డి టౌన్ కమిటీ సమావేశంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేంద్ర మాట్లాడుతూ గతంలో ఎన్నికల ముందు హామీ ఇచ్చిన వికలాంగులకు సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామని చెప్పి ఇప్పటికీ శిశు సంక్షేమ శాఖ లోనే కొనసాగిస్తురు వికలాంగులకు ఎంత బడ్జెట్ అనేది తెలియక ఇప్పటికే అర్థమయ్యే పరిస్థితి లేదు కాబట్టి ప్రత్యేక వికలాంగుల సంక్షేమ శాఖని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం గతంలో ఉన్న పెన్షన్ బకాయి పడ్డ డబ్బులు వెంటనే అమలు చేయాలి వికలాంగులకు పరికరాలు ఇస్తామని ఇప్పటికీ మూడు దఫాలో అప్లికేషన్ పెట్టుకున్నా ఏ ఒక్కరికి కూడా బడ్జెట్ లేదని పరికరాలు పంపించేసి పరిస్థితి లేదు వెంటనే ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న . వికలాంగులకు ఉపాధి అవకాశాల్లో రుణాలు ఇస్తామని ఇప్పటికీ బ్యాంకు ద్వారా ఏ మాత్రం రుణం ఇచ్చే పరిస్థితి లేదు వెంటనే ప్రతి వికలాంగునికి ఎలాంటి చర్తులు లేకుండా ప్రభుత్వం బ్యాంకుల ద్వారా 10 లక్షల రూపాయలు రుణం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం వికలాంగులకు ఎన్నికల్లో ముందు హామీ ఇచ్చిన ఇప్పటికీ 27 నెలలు గడిచిన 6000 రూపాయలు పెన్షన్ ఇస్తానని ఇచ్చే పరిస్థితి లేదు ఇప్పటికి మీరు ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని 6000 రూపాయలు పెన్షన్ వెంటనే ఇవ్వాలని వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని వికలాంగులకు అంతో దయ రేషన్ కార్డు 35 కిలోల బియ్యం వెంటనే ఇవ్వాలని వికలాంగులకు ఎన్నికలలో అవకాశం కొరకు నామినేటెడ్ పోస్టులు చేయాలని గ్రామపంచాయతీ నుంచి అసెంబ్లీ పార్లమెంట్ వరకు నామినేట్ పోస్టు అమలు చేయాలని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మీరు ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీల్లో వికలాంగుల సమస్యలు పరిష్కారం అమలు చేస్తారని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి ఎన్ పి ఆర్ డి డివిజన్ ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి ఎన్ పి ఆర్ డి మోత్కూరు మండల అధ్యక్షులు ఎర్రవెల్లి నాగేష్ టౌన్ అధ్యక్షులు గౌలికర్ రాజు మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షులు, గుండు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి,అప్పల యాదగిరి ,వెంకటేష్, మోత్కూర్ మహిళా కన్వినర్ మంజుల, గౌడిశాల యాదగిరి, చేతరాశి రమేష్ జయభిక్షం ఎండి జమాల్ ఎస్.కె కాశీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల జీవితాల్లో చీకట్లు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**
**గజ్వేల్‌లో విద్యుత్ కార్మికుల సమ్మెకు మద్దతు**
**కన్వర్షన్, రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్**
**సమ్మె రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపుతుంది**
**హామీలు నెరవేర్చకపోతే ఆందోళన చేపడతాం**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

విద్యుత్ కార్మికుల కుటుంబాల్లో వెలుగు నింపుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు వారి జీవితాల్లో చీకట్లు నింపుతోంది అని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్స్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు గజ్వేల్ విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న ఆర్టిజన్, అన్మాండ్, పీస్ రేట్ కార్మికులకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఆర్టిజన్ కార్మికులకు విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ ఇవ్వాలని, విలీనం కాని కార్మికులను సంస్థల్లో చేర్చాలని, అన్మాండ్ వర్కర్లను ఆర్టిజెన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గతంలో చేసిన విధంగా కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో కార్మికులు సమ్మెలో పాల్గొనడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. సమ్మెల ప్రభావంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడి రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని, పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, పీఆర్సీలు, విద్యార్థులకు హామీలు సహా అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో విద్యుత్ రంగం బలోపేతం కాగా, ప్రస్తుత ప్రభుత్వం ఆస్తులను దెబ్బతీస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందనా రవీందర్, కౌన్సిలర్లు బొగ్గుల స్వప్న సురేష్, మామిడి శ్రీధర్, విద్యుత్ జేఏసీ ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ షాదుల్ పాషా, వైస్ చైర్మన్ రామగౌని రవికుమార్, సిరినేని భూపతి రాజు, శ్రీధర్, యాదగిరి గౌడ్, ఖలీల్ పాషా, చంద్రం యాదవ్, కుంట కిషన్, శ్రావణ్ రెడ్డి, జాంగిర్, బుచ్చిరెడ్డి, బాలకిషన్, కరుణాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



వాస్తవం : దౌల్తాబాద్

ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని దౌల్తాబాద్ మండలంలోని కొనాయిపల్లి గ్రామంలో గురువారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నందున ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్న వేళల్లో అధిక ఎండలో పనిచేసే సమయంలో శరీరంలో నీటి లోపం తలెత్తే ప్రమాదం ఉన్నందున తరచూ తాగునీరు తీసుకోవడంతో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని వినియోగించాలని సూచించారు. ఎండల ప్రభావం వల్ల తలనొప్పి, అలసట, డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తే అవకాశమున్నందున కూలీలు జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు.అలాగే ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పలు చర్యలు చేపడుతున్నదని, గ్రామస్థాయి నుంచి కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కూలీలు ఆరోగ్యంగా ఉంటేనే పనులను సమర్థవంతంగా నిర్వహించగలరని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మనోజ్, వార్డు సభ్యులు స్వామి గౌడ్, పిట్ల స్వామి, కురుమ స్వామి, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిమిషాంబికా దేవి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి

వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ సైట్-2లోని నిమిషాంబికా దేవి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన వార్షికోత్సవాలలో ఆలయ కమిటీ నిర్వాహకుల ఆహ్వాన మేరకు మాజీ కార్పొరేషన్ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి కుంకుమ, ప్రసాదం రావుల శ్రీధర్ రెడ్డికి అందజేశారు.రావుల శ్రీధర్ రెడ్డి ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు బోరబండ బీసీ సెల్ అధ్యక్షుడు హెచ్. రమేష్ యాదవ్, బీఆర్ఎస్వీ హైదరాబాద్ కోఆర్డినేటర్ సాయి కిరణ్ యాదవ్, సాయి వంశీ యాదవ్, నాగరాజు, నాని, చిన్న, ఫిరోజ్, ఉదయ్, సమీర్, సురేందర్, గన్ని, మల్లేశ్, మహేష్, గోపీ, గణేష్ పాల్గొన్నారు.



# ఘనంగా కేసరి హనుమాన్ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు

### భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం
### ప్రత్యేక పూజలు, మహా అన్నప్రసాదం
### వేడుకల్లో పాల్గొన్న కొమురవెల్లి శంకరయ్య
### నిర్వాహకులకు అభినందనలు



**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

కేసరి హనుమాన్ స్వామి అనుగ్రహంతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలి. దైవనామ స్మరణతోనే మానవ జీవితానికి ముక్తి లభిస్తుంది అని గజ్వేల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొమురవెల్లి శంకరయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని వాగుగడ్డ ప్రాంతంలో ఉన్న కేసరి హనుమాన్ దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. గురువారం ఆలయంలో రుద్రాభిషేకం, చండీ హవనం, మహా పూర్ణాహుతి, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శివపార్వతుల కళ్యాణాన్ని కన్నుల పండుగగా జరిపారు. ఈ సందర్భంగా కొమురవెల్లి శంకరయ్య మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి పెంపొందించుకుని ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదాన్ని అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలకు సహకరించిన దాతలను సన్మానించారు. ఇందులో భాగంగా కొమురవెల్లి శంకరయ్యను కూడా శాలువాతో సత్కరించి తీర్థప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నాయిని ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, జయసింహా, పిచ్చయ్య, హనుమాన్ దీక్షా స్వాములు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ సాగర్‌కు సన్మానం



### ఆర్యవైశ్య నాయకుడు కొమురవెల్లి సుధాకర్
### న్యాయవాదుల సమస్యలు పరిష్కారంపై ఆశాభావం
### బార్ అసోసియేషన్ బలోపేతానికి మద్దతు

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

నిబద్ధతగల న్యాయవాదిగా పేరున్న కిరణ్ సాగర్ నాయకత్వంలో స్థానిక న్యాయవాదుల సమస్యలు పరిష్కారం అవుతాయి అని బార్ అసోసియేషన్ మరింత బలోపేతం అవుతుంది అని ఆర్యవైశ్య నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త కొమురవెల్లి సుధాకర్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన కిరణ్ సాగర్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకుడు కొమురవెల్లి సుధాకర్ మాట్లాడుతూ, న్యాయవాదుల హక్కులు, సమస్యల పరిష్కారంలో కిరణ్ సాగర్ సమర్థంగా ముందుకు తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో బార్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

# వారసులకు తెలియకుండా ఆస్తి మార్పిడి

### లక్కిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి
### న్యాయస్థానంలో తేల్చుకోవాలని సూచించిన ఈవో



**వాస్తవం : గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట గ్రామ పంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మ్యూటేషన్లు జరుగుతున్నాయని, దీనికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు లక్కిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి  డిమాండ్ చేశారు.గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో తన నివాసంలో విలేకరులతో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గంభీరావుపేటలోని ఇంటి నెంబర్ 1-3-27 గల ఇల్లు తండ్రి దివంగత లక్కిరెడ్డి ఎల్లారెడ్డి  ఆస్తి అని అన్నారు. గతేడాది గ్రామ పంచాయతీలో వారసులందరికీ సమాచారం ఇవ్వకుండా ఎటువంటి రికార్డుల మార్పిడి చేయవద్దని రాతపూర్వక ఫిర్యాదు చేశానని తెలిపారు. ఫిర్యాదును పట్టించుకోకుండా గ్రామ పంచాయతీ ఈఓ , తన తమ్ముడి కుమారుడైన సుష్రత్ రెడ్డి పేరు మీద ఆస్తిని మ్యూటేషన్ చేశారని ఆరోపించారు. ఏ ప్రాతిపదికన మ్యూటేషన్ చేశారు అని ఈఓను నిలదీయగా, సమాధానం చెప్పలేకపోయారని, ఆ తర్వాత తిరిగి ఆస్తిని తన తండ్రి ఎల్లారెడ్డి పేరు మీదకు మార్చినట్లు తెలిపారు. 75 ఏళ్ల వయసులో తనకు చట్టపరంగా రావాల్సిన వాటా కోసం పోరాడుతుంటే, అధికారులు ఇలా ఏకపక్షంగా వ్యవహరించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవో వినీల్ రెడ్డిని వివరణ కోరగా  జగదీశ్వర్ రెడ్డి  తమ్ముడి కొడుకు సుష్రత్ రెడ్డి వద్ద రిజిస్టర్డ్ 'విల్లింగ్ డీడ్' ఉందని, దాని ఆధారంగానే వారు ఆన్‌లైన్‌లో మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఫిజికల్ గా రాలేదని తెలిపారు. దరఖాస్తు సమయంలో డెత్ సర్టిఫికెట్ లేదని చెప్పడంతో, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి మ్యూటేషన్ ప్రక్రియ పూర్తి చేశామని పేర్కొన్నారు.జగదీశ్వర్ రెడ్డి  ఫోన్లో సంప్రదించారని, అన్ని డాక్యుమెంట్  తీసుకు రమ్మని చెప్పామని, జగదీశ్వర్ రెడ్డి గతంలోనే దరఖాస్తు చేశాడని, అప్పటి ఈ వో రికార్డు చేయలేదని గుర్తించామన్నారు. పాత దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నందున, ప్రస్తుతం సుష్రత్ రెడ్డి పేరు మీద చేసిన మ్యూటేషన్‌ను రద్దు చేశామని స్పష్టం చేశారు.ఇది కేవలం సమాచారం తెలియక జరిగిన పొరపాటని, ప్రస్తుతం ఆస్తిని తిరిగి తండ్రి పేరు మీదకు మార్చామని అన్నారు.ఇరు వర్గాలను న్యాయస్థానంలోనే తేల్చుకోవాలని సూచించినట్లు ఈఓ తెలిపారు.

# క్రమశిక్షణ ఉల్లంఘించిన అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత సస్పెండ్



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**

రామగుండం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న  నాగ్ల మల్యాల స్వర్ణలత, తనపై అధికారుల పట్ల అత్యంత దురుసుగా ప్రవర్తిస్తూ, దుర్భాషలాడినట్లు ఫిర్యాదులు అందాయని. ఈ ప్రవర్తన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని,తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యమని ప్రాథమిక విచారణలో తేలిందని, ఉన్నతాధికారుల నివేదికలు , అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి సదరు అంగన్‌వాడీ టీచర్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తన ఉత్తర్వుల్లో తెలిపారు.ఈ సస్పెన్షన్ ఆదేశాలు సదరు టీచర్‌పై పూర్తిస్థాయి విచారణ పూర్తయ్యి, తదుపరి చర్యలు తీసుకునేంత వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు.ప్రభుత్వ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా,క్రమశిక్షణ తప్పినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.




# వెంకటాపురం శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

### యువకుడు మృతి

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**



ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామ శివారులో గు రువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్ అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లడంతో గంభీరా వుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని కుమారుడు మనోజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచా రం ప్రకారం, ట్రాక్టర్‌ను సిరిసిల్లకు రిపేర్ పనుల కోసం తీసుకెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అదుపు కోల్పోయిన ట్రాక్టర్ ఒక్కసారిగా రోడ్డుపై నుంచి దూసుకెళ్లి పొలాల్లోకి వెళ్లింది.ఈ ఘటనలో మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా, అతడిని వెంటనే సమీప ఆస్పత్రికి తరలించారు.ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## జీవన్ రెడ్డికి కాంగ్రెస్ చాలా చేసింది

### జీవన్ రెడ్డి ఎపిసోడ్‌పై మహేశ్ గౌడ్ రియాక్షన్



హైదరాబాద్, ఏప్రిల్ 9: మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరాలనే విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ చాలా చేసిందని ప్రస్తావించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారంగాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు.

# త్వరలో కారెక్కుతా

- మాజీ సీఎం కేసీఆర్‌ను కలుస్తా..
- ఆయన నాయకత్వంలో పనిచేసే అవకాశం సంతోషకరం
- కేసీఆర్‌తో నాలుగున్నర దశాబ్దాల స్నేహబంధం నాది
- బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి.. రేవంత్ పాలన అట్టర్‌ఫ్లాప్
- గత ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ఇప్పుడేవి?
- రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మార్పును కోరుకుంటున్నరు
- మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నాం
- సుదీర్ఘ రాజకీయ అనుభవం, నిబద్ధత కలిగిన నేత జీవన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌తో కలిసి ప్రయాణించాలని ఆయనను కోరాం
- పార్టీలోకి వస్తే సముచిత స్థానం : వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం బాటలో తెలంగాణ నడిచిందని మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించేందుకు జీవన్‌రెడ్డి స్వగృహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం వచ్చిన సందర్భంగా మాట్లాడారు. ఆత్మగౌరవ సమస్య, ప్రజాహిత నిర్లక్ష్యంతోనే కాంగ్రెస్‌ను వీడుతున్నట్టు స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్ల పాలన అట్టర్‌ఫ్లాప్ అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రసాధకుడు కేసీఆర్ నేతృత్వంలో పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉన్నదని తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తో తనకు 45 ఏండ్ల స్నేహం, అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. త్వరలోనే కేసీఆర్‌ను కలుస్తానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని స్పష్టంచేశారు.**

జగిత్యాల, ఏప్రిల్ 9 : రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం బాటలో తెలంగాణ నడిచిందని మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించేందుకు జీవన్‌రెడ్డి స్వగృహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం వచ్చిన సందర్భంగా మాట్లాడారు. ఆత్మగౌరవ సమస్య, ప్రజాహిత నిర్లక్ష్యంతోనే కాంగ్రెస్‌ను వీడుతున్నట్టు స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్ల పాలన అట్టర్‌ఫ్లాప్ అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రసాధకుడు కేసీఆర్ నేతృత్వంలో పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉన్నదని తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తో తనకు 45 ఏండ్ల స్నేహం, అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. త్వరలోనే కేసీఆర్‌ను కలుస్తానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని స్పష్టంచేశారు. కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రస్తుతం కనిపించకుండా పోయాయని తెలిపారు. పార్టీలో వలసవాదులను ప్రోత్సహిస్తూ, తనలాంటి నికార్సైన కార్యకర్తలకు అన్యాయం చేయడం సరికాదని పేర్కొన్నారు. రెండున్నరేండ్ల పాలనలోనే అన్ని వర్గాల ప్రజలు మార్పు కోరుకుంటున్నారని స్పష్టంచేశారు. కేసీఆర్ పాలననే రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని, ఆయనతోనే రాష్ట్రం వచ్చిందనే విషయం ఎవరూ విస్మరించలేరని చెప్పారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన జననేతగా జీవన్‌రెడ్డికి పేరుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్పష్టం చేశారు. ఆయన బీఆర్ఎస్‌తో కలిసి ప్రయాణించేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందని, సాదరంగా ఆయనను పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. గురువారం జగిత్యాలలోని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఇంటికి ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల నేతలతో కలిసి కేటీఆర్ చేరుకున్నారు. ఆయనతో గంటపాటు సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్‌తో జీవన్‌రెడ్డికి మంచి అనుబంధం, స్నేహం ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రజల మోముల్లో చిరునవ్వులు తిరిగి రావాలంటే కేసీఆర్ పాలన రావాలని మాజీమంత్రి జీవన్‌రెడ్డి సైతం కోరుకుంటున్నారని, అందులో భాగంగానే బీఆర్ఎస్‌తో కలిసి ప్రయాణం సాగించేందుకు ఆయన సిద్ధపడ్డారని చెప్పారు. తెలంగాణ పునర్నిర్మాణంలో జీవన్‌రెడ్డి లాంటి అనుభవం, ప్రజా సంబంధాలు కలిగిన రాజకీయ నేత ఉండాలని కేసీఆర్ గతంలోనే అభిలాషించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్ ద్వారా జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి రావాలని కేసీఆర్ ఆహ్వానించినట్టు పేర్కొన్నారు. అయితే నిబద్ధత కలిగిన నాయకుడిగా జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌లోనే కొనసాగుతానంటూ ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించినట్టు తెలిపారు. అయినా నాటి నుంచి నేటివరకు కేసీఆర్, జీవన్‌రెడ్డి మధ్య వ్యక్తిగత అభిమానం, గౌరవం అలాగే కొనసాగాయని చెప్పారు.

### వాయిదాల్లేవ్..

# మొత్తం ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించాల్సిందేనని కీలక ఉత్తర్వులు జారీచేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు దక్కాల్సిన బెనిఫిట్స్‌ను ఈ నెల 9వ తేదీలోగా చెల్లించాలన్న గత ఆదేశాలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంపై ధర్మాసనం మండిపడింది. కోర్టు ఆదేశాలను ఆషామాషీగా తీసుకోవద్దని హెచ్చరిం చింది. రిటైర్డు ఉద్యోగు లకు చట్ట ప్రకారం అన్ని బెనిఫిట్స్ చెల్లించాల్సిందేనని, ఈ విషయంలో పాక్షిక చెల్లింపులు చేస్తామంటే కుదరదని తేల్చి చెప్పింది. ఒక రిటైర్డు ఉద్యోగికి బకాయిలు చెల్లించని పరిస్థితులు ఉన్నా.. ఆర్థికశాఖ ముఖ్యకా ర్యదర్శి స్వ యంగా హైకోర్టు విచారణకు హాజరై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. ఇప్పటివరకు 737 మంది రిటైర్డు ఉద్యోగులకు దక్కాల్సిన ప్రయోజనాలు కల్పించామని ప్రభుత్వం చెప్తున్న లెకలకు, కోర్టులో దాఖలైన పిటిషన్లకు పొంతన కుదరడం లేదని ఆగ్రహం వ్యక్తంచేసింది. 737 మందికి చెల్లించామని ప్రభుత్వం చెబుతుంటే.. పరిషా రమైన పిటిషన్లు 221 మాత్రమే ఉన్నాయని చెప్పింది. అధికారులు టోకెన్లు జారీ చేసినప్పటికీ పూర్తిస్థాయిలో చెల్లింపులు జరుగలేదని మండిపడింది. మరోసారి చివరి అవకాశం ఇస్తున్నామని తెలిపింది. తదుపరి విచారణలోగా పూర్తిస్థాయిలో చెల్లించా ల్సిందేనని నొకి చెప్పింది. గడువు ఇస్తున్నామని చెప్పి ప్రభుత్వం అలుసుగా తీసుకోరాదని హెచ్చరించింది. కోర్టులతో ఆటలాడవద్దని కూడా స్పష్టంచేసింది. రెగ్యులర్ ఉద్యోగులకు ఒక నెల జీతం ఆగినా పట్టించుకోబోమని, కానీ పదవీ విరమణ చేసిన వారికి వాళ్ల కష్టార్జితం చెల్లించకపోతే ఉపేక్షించే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చింది. ఇచ్చే సొమ్ము ప్రభుత్వానిదేమీ కాదనే విషయాన్ని పాలకులు, అధికారులు గుర్తించాలని పేర్కొంది. ఉద్యోగాలు చేసినంతకాలం కూడబెట్టిన సొంత సొమ్మునే ఉద్యోగ విరమణ తర్వాత ప్రభుత్వం వారికి చెల్లిస్తున్నదన్న కీలక విషయాన్ని విస్మరించొద్దని చెప్పింది.ఉద్యోగ విరమణ చేశాక పిల్లల చదువులు, పెండ్లిళ్లు, ఇల్లు కట్టుకోవడం వంటి ముఖ్యమైన జీవిత ప్రణాళికలను అమలు చేసుకునేందుకు అది ఉద్యోగులు దాచుకున్న సొమ్మని వివరించింది. తదుప రి విచారణ జరిగే నాటికి ఒక రిటైర్డు ఉద్యోగికి కూడా ప్రభుత్వం నుంచి బకాయిలు పెండింగ్‌లో ఉండటానికి వీల్లేదని తేల్చిచెప్పింది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడం లేదంటూ దాఖలైన పిటిషన్ల వారీగా ప్రభుత్వం చెల్లింపుల నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఉద్యోగ విరమణ ప్రయోజనా లను చెల్లించాలని గత ఏడాది జారీచేసిన ఉత్తర్వులను అమలు చేయలేదం టూ దాఖలైన సుమారు 572కు పైగా కోర్టు ధికరణ పిటిషన్లను న్యాయ మూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గురువారం విచారణ చేపట్టారు. పిటిషన్ల వారీగా లోతుగా పరిశీలన చేస్తూ సమగ్రంగా విచారణ జరిపారు. మొత్తం 221 పిటిషన్లలో ఉత్తర్వులు అమలైనట్టు తేల్చారు. మరో 3,656 మంది పిటిషనర్లకు టోకెన్లు జారీచేసి వాటిలో 1,056 మందికి చెల్లింపులు చేశారని తెలియజేసింది. ఇంకా 2,600 టోకెన్లు చెల్లించాల్సి ఉన్నదని గుర్తించింది. వీరందరికీ ఈనెల 3లోగా చెల్లిస్తామని గత విచారణలో ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాలేదని తప్పుపట్టింది. పూర్తిస్థాయిలో ఎం దుకు చెల్లించలేదని నిలదీసింది. తదుపరి విచారణను జూన్ 10కి వాయిదా వేసింది.




జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
JOURNALISTS SANKSHEMA SANGAM
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110